# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 07 నవంబర్ 2023


## సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, శాసన మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియాఖానం



**రాయచోటి, నవంబరు 6, ప్రభాతవార్త:**

ఈనెల 9న రాయచోటికి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానం, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, డీఎస్పీ మహబూబ్‌బాషా, ఆర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈనెల 9న జకియా ఖానం కుమారుని వివాహ రిసెప్షన్‌కు, మాసాపేటకు చెందిన కీ.శే.జి.ఎండీ రఫీ సోదరుని కుమార్తె వివాహానికి సీఎం హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సీఐ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, వైసీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్, ఆర్అండ్‌బీ డీఈ వెంకట సుబ్బయ్య, ఏఈ గిరీశ్వరరావు, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, కౌన్సిలర్లు ఆసీఫ్, అలీఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, షబ్బీర్, జానం, రవీంద్రయాదవ్, నాసీర్, బీసీ సెల్ విజయ భాస్కర్, జీఎండీ ఇమ్రాన్, ఇర్షాద్, కోఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, ఆర్ట్సు శంకర్, నవాజ్, క్రిష్ పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**దువ్వూరు, నవంబరు 6, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో బి.భాస్కర్‌రెడ్డి వరి పొలాన్ని వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త డా.ఎం.జాన్సన్, వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీవల్లీ సోమవారం పరిశీలిం చారు. భాస్కర్‌రెడ్డి అనే రైతు తన వరి పొలం సరైన ఎదుగుదల లేదని పురుగు మందు పిచికారి చేయడం వల్ల ఎదుగుదల ఆగిపోయిందని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డికి నాలుగు రోజుల క్రితం ఫిర్యాదు చేయడంతో వ్యవసాయాధికారి వరి పంటను పరిశీలించి నివేదిక పంపారు. సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించి ఇందుకు కారణం మూడు రకాలుంటా యన్నారు. పైరు పొట్ట దశలో ఉండి 2 రకాల మందులు కలిపి పిచికారి చేయడం వల్ల గాలిలో తేమ శాతం తక్కువగా ఉండి, పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడం వల్ల పొటాష్ లోపం కూడా ఉందని పైరు తీవ్ర ఒత్తిడికి గురై బలహీనంగా ఉండడంలో సరైన సమయంలో పొట్ట దశలో ఉన్న వరి పంట వెన్ను సరైన సమయంలో బయటికి రాలేదని పేర్కొన్నారు. 13:0:45 అనే మందును పిచికారి చేయాలన్నారు. మొక్కల నమూనాలను పరిశీలించేందుకు వాటిని తీసుకెళ్తున్నామని రెండురోజుల్లో నివేదిక ఇస్తా మన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి సహాయకులు రామ్‌చరన్, రైతులు పాల్గొన్నారు.

# వసతి గృహాలపై ఆర్డీవో నిఘా!

**వసతిగృహాలలోని విద్యార్థులకు చక్కటి బోజనంతో పాటు మంచి విద్య నందించాలనే ఉద్దేశ్యంతో ఎక్కడా రాజీ పడకుండా వసతిగృహాలను ఇంటి వాతా వరణాన్ని తలపించేల ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని ముందుకు వెళుతంటే కొందరు అధికారుల తీరు వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవు తున్నారు. బద్వేలు ఏఎస్‌డబ్ల్యుఓ తీరు సరిగా లేకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో బద్వేలు ఆర్డీవో వసతిగహాలపై నిఘా ఉంచినట్లు సమాచారం.**

- బద్వేలు ఏఎస్‌డబ్ల్యుఓ కలెక్టర్‌కు ఫిర్యాదు
- డబ్బులు ముట్ట చెబితేనే కాగితాలపైన సంతకాలు
- విద్యార్థుల నోరుకొడుతున్న ఏఎస్ డబ్ల్యుఓ



బద్వేలు, నవంబర్ 5 ప్రభాతవార్త

బద్వేలులో వసతి గృహాలు ఎన్ని ఉన్నాయో, ఏ పరిధిలో ఉన్నాయి, ఎంత మంది విద్యార్థులు, ఉన్నారు. ఎంతమంది పనిచేస్తున్నారు అనే అంశాలపై పూర్తిగా నిఘా ఉంచినట్లు సమాచారం. వసతిగృహాలలోని విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 50లు కమిషన్ ఇస్తేనే బిల్లులపై సంతకాలు పెడతానని లేకుంటే బిల్లులు పాస్ చేయనని అన్నట్లు సమాచారం. ఏ కాగితం మీద సంతకం పెట్టాలన్న డబ్బులేనిదే ఏఎస్‌డబ్ల్యుఓ సంతకం పెట్టనన్నట్లు వారం రోజుల క్రితం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఒక్కో విద్యార్థినుంచి వార్డన్ దగ్గర రూ.50లు వసూలు చేసినట్లు తెలియడంతో ఏఎస్‌డబ్ల్యుఓపై సంఘాలు, దర్నాలు చేసిన నేపథ్యంలో ఉన్నతాధికారులు పిలిచి మందలించడమే కాకుండా వారు కూడా ఏఎస్‌డబ్ల్యుఓ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. తర్వాత ఉన్నతాధికారులకు మాటలు చెప్పుకుని యదావిధిగా విద్యార్థుల నోరుకొడుతున్నట్లు సమాచారం. దీంతో వార్డన్లు కూడా విద్యార్థులకు మెనూ ప్రకారం పూర్తిస్థాయిలో పిల్లలకు బోజన వసతి కల్పించలేదనే అపోహలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ప్రతి వసతి గృహంలో ఉన్న సంఖ్య కంటే అధికసంఖ్యలో ఉన్నట్లు చూపించి బిల్లులు పెడుతుండడంతో దీనికి ఏఎస్‌డబ్ల్యుఓ ఆమోదం తెలపాల్సిన నేపథ్యంలో కమి షన్లు ఇస్తే సంతకాలు పెడతామని అన్నట్లు ఈ మధ్యవార్తలు బయటకు వచ్చాయి. వసతిగృహాలలో పనిచేసే వార్డన్లే కాకుండా పర్మినెంట్ ఉద్యోగులకు ఏవైనా బకాయిలు రావలసి ఉన్నా లేక ప్రభుత్వం నుంచి రావలసిన రాయతీలపై సంతకాలు పెట్టాలంటే కమిషన్ ముట్టచెప్పాలని లేకపోతే సంతకమే పెట్టరని అంటున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో 11ఎస్సీ వసతిగృహాలు ఉన్నప్పటికీ వీటిలో దాదాపు వెయ్యి మంది విద్యార్థులు ఉన్నారు. రికార్డు ప్రకారం ఇంకా అదనంగా అవకాశాలు లేకపోలేదు. కేవలం వసతిగృహాలకు వచ్చే వారి సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ రికార్డు ప్రకారం చూస్తే అధికంగా ఉంటుంది. ఇదే అదునుగా భావిం చిన ఏఎండబ్ల్యుఓ వారి వద్ద నుంచి కూడా ఒక్కో తలకాయకి ఇంత ఇవ్వాలని వార్డన్ పై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అయితే నాలుగు నెలలుగా బిల్లులు రాకపోవడంతో వార్డన్లు కూడా ఏఎస్‌డబ్ల్యుఓకు ముట్టచెప్పే విషయంలో వెనక దుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ కొన్ని విషయాలలో ఏఎస్‌డబ్ల్యుఓ తన పంథాను మార్చుకోకపోవడం గమనార్హం.

## 9,10వ తేదీల్లో ముఖ్యమంత్రి
# జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**ముఖ్యమంత్రి ముందస్తు ఏర్పాట్లపై అధికారుల సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు**

కడప నవంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 9, 10న రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయ వంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా సోమ వారం కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ లో ముందస్తు ఏర్పాట్లపై.. ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జేసి జి.గణేష్ కుమార్, నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్, పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డితో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 9, 10న రెండు రోజులు పులివెందుల, ఇడుపులపాయలో ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయ డానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, పులివెందుల, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, డ్వామా, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, ఆనంద నాయక్ , సిపివో వెంకట రావు, ఆర్ %డ% బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, జిజిహెచ్ సూపర్ ఇన్ టెన్ డెంట్ డా.పద్మావతి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, బిసి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 9, 10తేదీలలో పులివెందులలో ముఖ్యమంత్రి పర్యటన

**పులివెందుల, నవంబర్ 6, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 9, 10 తేదీలలో పులివెందులలో పర్యటించనున్నారు. 9వ తేదీ మధ్యా హ్నం 1.00గంటకు అన్నమయ్య జిల్లా నుండి హెలికాప్టర్ ద్వారా పులివెందులలోని బాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకుం టారు. 1.40గంటలకు శ్రీక్రిష్ణదేవాలయాన్ని ఆయన ప్రారం భించారు. అనంతరం 2.05 నిమిషాలకు ఏపీ కార్ల్‌కు చేరుకుని శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాలకు భూమి పూజ చేస్తారు. తరువాత 2.20 గంటలకు నిర్మించిన వ్యవసాయ, ఉద్యాన శాఖ కళాశాల భవనాలను ప్రారంభిస్తారు. తరువాత 2.40 నిమిషాలకు చిత్ర లేఖన పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తారు. తరువాత 2.55 గంటలకు ఆదిత్యబిర్లా యూనిట్‌ను ప్రారం భిస్తారు. 3.50 గంటలకు హెలి ప్యాడ్‌కు చేరుకుని 4.15 గంటలకు ఇడుపుల పాయ వ్యవ సాయ క్షేత్రానికి చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. ఈనెల 10న ఉదయం 8.40 గంటలకు ఇడుపులపాయలోని ఆర్.కె.వ్యాలీ పోలీసుస్టేషన్‌ను ప్రారం భిస్తారు. తరువాత ఇడుపుల పాయలోని ఎకోపార్కు చేరుకుని వేముల మండల ప్రజాప్రతి నిధులు, నాయకుల సమావేశంలో పాల్గొంటారు. 11.55 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకుని తాడేపల్లె నివాసానికి బయలు దేరుతారు.

# 5వ విడత జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రత్యేక ప్రాధాన్యత

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్సులో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి**

కడప నవంబర్ 6, ప్రభాతవార్త

5వ స్టేజీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రాధాన్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం తాడేపల్లి నుండి "జగనన్న ఆరోగ్య సురక్ష'' కార్యక్రమంపై ముఖ్యమంత్రి నిర్వహించిన వీసీ కి.. కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్ నుండి కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హాజరయ్యారు. సీఎం విసి ముగిసిన అనంతరం.. ఆయన అందించిన మార్గదర్శకాల మేరకు... సంబందిత శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. జిల్లాలో అత్యంత ప్రధాన్య తతో క్షేత్ర స్థాయిలో అమలవుతుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుతం 5వ దశలో జరుగుతున్న "జగనన్న ఆరోగ్య సురక్ష'' కార్యక్రమం జిల్లాలో చివరి దశలో ఉందని.. ఇప్పటికే హెల్త్ క్యాంపులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబాన్ని ఆరోగ్య సురక్ష ద్వారా జల్లెడ పట్టి.. అర్హులైన వారందరికీ వైద్య పరీక్షలు చేయించి వారి ఆరోగ్య రిపోర్ధులను నమోదు చేయాలన్నారు. జనవరి మాసం నుండి నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని అం దుకు సంబంధించి.. వైద్యఆరోగ్య శాఖ అధికారులు సంబందిత డేటాను అప్ డేట్ చేసుకోవాలన్నారు.

**9 నుండి "వైఏపి నీడ్స్ జగన్"**

రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 9వ తేదీ నుండి వారం రోజుల పాటు నిర్వహించే.. "వైఏపి నీడ్స్ జగన్'' కార్యక్రమం ద్వారా అన్ని సచివాలయాల పరిధిలో.. ప్రతి కుటుంబం ప్రభుత్వం ద్వారా పొందిన అన్ని రకాల సంకేమ పథకాల ద్వారా ఎంతెంత లబ్ది పొందారు. ప్రభుత్వం ప్రజలకు, గ్రామానికి ఏమి లబ్ది చేకూర్చింది. గ్రామానికి ఎంతమేర అభివృద్ధి చేకూరింది.. ప్రజలకు పూర్తిస్థాయిలో తెలిసేలా.. అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమానికి అర్బన్ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు, రూరల్ ప్రాంతాల్లో ఏవో పిఆర్డిలు నోడల్ అధికారులుగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆయా ప్రాంతాల స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పిసీఈవో సుధాకర్ రెడ్డి, సీపీవో వెంకట్రావు, అదనపు డిఎంహెచ్ఓ డా. ఉమామహేశ్వర్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.బాలాంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.




# అభివృద్ధికి ఆమడదూరంలో 23వ వార్డు

- 23వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేక ఇబ్బందులలో ప్రజలు
- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు 23వ వార్డు పై దృష్టిసారించాలి
- చిన్నపాటి వర్షానికే గుంతలమయంగా మారిన రహదారులు

**బద్వేలు అర్బన్ , నవంబర్6 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు వెంగమాంబనగర్ పెద్ద మసీదు వెనుక భాగాన ఉన్న వీధులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయలని వార్డులోని పలువురు ప్రజలు అధికారులకు, నాయకులకు విన్నవించు కుంటున్నారు. ఆనాటి పంచాయతీ నుంచి నేటి మున్సిపాలిటీ వరకు అభివృద్ధి ఏమాత్రాన జరిగిన పరిస్థితులు కనపడలేదని పలువురు వార్డు ప్రజలు పేర్కొ న్నారు. గత ఎన్నికలలో వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలందిస్తామని హామీ ఇచ్చిన నాయకులు నేటికి ఎన్నికలు జరిగి నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నా వార్డులలో సీసీ రోడ్లు గాని, డ్రైనేజీ కాలువలు గాని నిర్మాణాలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఇప్ప టికీ వార్డు సమస్యలపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే దృష్టికితీసుకుపోయామని, రెండు, మూడు నెలలలో వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామని పెద్ద మసీదులో హామీ ఇచ్చారని నేటికి వార్డులో అభివృద్ధిపై దృష్టిపెట్టకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యంగా వర్షాలు పడినపుడు రోడ్డుపైన ఎక్కడపడితే అక్కడ నీరంతా స్తంభించి రాత్రిపూట దోమల వ్యాప్తితో విషజ్వరాలు బారీన పడిన సంఘటనలు చోటు చేసుకన్నాయన్నారు. ఇప్పటికైనా వార్డులో ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలందించేందుకు అధికారులు, నాయకులు, వార్డు కౌన్సిలరు చొరవ తీసుకోవాలని వార్డు ప్రజలుకోరారు.



**దోమల వ్యాప్తితో ఇబ్బందులు పడుతున్నాం**

23వ వార్డు పెద్ద మసీదు వెనుక గుంతలమయంగా ఉన్నటువంటి రహదారిలో రోజు రాకపోకలు జరగాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నాం. ముఖ్యంగా కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరంతా స్తంభించి రాత్రి సమయంలో దోమల వ్యాప్తి అధికమైందని, దోమకాటు వలన డెంగ్యూ,మలేరియా, వంటి వాటి బారిన పడి వేలకు వేలు వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున మున్సిపల్ శాఖాదికారులు, ప్రజాప్రతినిధులు 23వ వార్డులోని సీసీ రోడ్లు, డ్రైనేజా కాలువలు ఏర్పాటు చేసి మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలి.

**– ఖాన్ సాబ్, 23వ వార్డు వాసి**

# పటిష్టత.. సమైక్యతకు పోలి శ్రీకారం..!

**(అన్నమయ్య ప్రతినిధి – ప్రభాతవార్త)**



రానున్న సార్వత్రిక ఎన్నికల్లోపు రాజంపేట తెలుగుదేశం పార్టీని విజయశిఖరం వైపు తీసుకెళ్ళేందుకున్న అన్ని అవకాశాలను సద్వినియోగ పరచు కోవడం జరుగుతుందని రాజంపేట మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ పోలి వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఇందుకోసం పార్టీని మొదటివిడతగా పటిష్ట పరచాల్సి ఉందన్నారు. పార్టీ నేతలందరూ సమైఖ్యంగా అడుగులు ముందు కేయాల్సిన అవసరముందన్నారు. ఇందుకోసం త్వరలో పార్టీ నేతలందరి సహకారం తీసుకొని ఐక్యతారాగ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు వివరించారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా తాను పార్టీ కోసం పని చేయాలని నిర్వయించుకున్నట్టు చెప్పారు. ఇందుకోసం తనకు రాజంపేట తెలుగుదేశం పార్టీ టికెట్టు వచ్చినా రాకపోయినా, టికెట్టు ఎవ్వరికి వచ్చినా వారి విజయం కోసం అవిరళ కృషి చేయడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ అధిష్టానం ఆదేశాలే తనకు శిరోధార్యమన్నారు. ప్రజాసేవకు పదవులు అవసరం లేదన్నది తన నిశ్చితాబిప్రాయమన్నారు. రాజంపేట నియోజకవర్గానికి వైఎస్ఆర్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. పార్లమెంటు కేంద్రంగా, బ్రిటీష్ కాలం నుండి సబ్ కలెక్టరేట్ తో పాటు, చెన్నై- హైదరాబాద్ హైవేతో పాటు విశాలమైన రేణిగుంట–గుంతకల్ రైల్వే మార్గాన్ని, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బరైటీస్ ఖనిజం, ఎర్రచందనం నిల్వలకు ప్రసిద్ధి చెంది ఉందన్నారు. తిరుపతి, కడప విమానాశ్రయాలకు కూడా మధ్యలో రాజంపేట ఉందన్నారు. పండ్లతోటలకు ప్రసిద్ది చెంది ఉండడమే కాకుండా, చెయ్యేరు, పెన్నా నదులతో అలలాడుతున్న రాజంపేటకు జిల్లా కేంద్రం విషయంలో ఘోరమైన అన్యాయం జరిగిందన్నారు. జిల్లా కేంద్రం విషయంలో రాజంపేటకు అన్యాయం జరిగితే నోరు మెదపని వైసిపి నేతలకు ఇక్కడ రానున్న ఎన్నికల్లో ఓటు అడిగే అర్హతను పూర్తిగా కోల్పోయారన్నారు. అన్నమయ్య జలాశయం కొట్టుకు పోయిన సంఘటనలో బాధిత గ్రామాల ప్రజలకు సరైన న్యాయం ఇప్పటివరకు జరగకపోవ డం అత్యంత దురదృష్టకరమన్నారు. త్వరలో నియోజకవర్గ వ్యాపితంగా ఉన్న తెలుగు దేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఐక్యంగా పార్టీ కోసం పని చేసేందుకు, పార్టీని పటిష్ట పరిచేందుకు పార్టీ నియోజకవర్గ స్థాయి నేతలు, మం డల నేతలు, ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు, ముఖ్యనేతలతో నిర్వహించనున్న ఐక్యతారాగ సమావేశాన్ని విజయ వంతం చేసేందుకు రాజంపేట తెలుగుదేశం పార్టీ నేతలు సంపూర్ణంగా సహకరిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. త్వరలో ఐక్యతారాగ సమావేశ ఎజెండాను పార్టీ నేతలందరితో కలిసి చర్చించి నిర్ణయించడం జరుగుతుందని పోలి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.

**ప్రజల్లో చైతన్యం రావాలి**

ప్రస్తుతం రాష్ట్రం అన్నివిధాలుగా నష్టపోయి వెనుకబడి పోయిందని, ఉద్యోగాలు లేక యువత చెన్నై, హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాలకు వెళ్ళాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సి ఉందని, అన్ని రంగాల్లో కుంటుబడిపోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టగలిగిన నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని రాష్ట్ర ప్రజలు గుర్తించాలన్నారు. అందుకే చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఇది చూసి ఓర్వలేకనే తప్పుడు కేసులతో బాబును వేధించాలని వైసిపి ప్రభుత్వం చూస్తుందని, అయితే ప్రజాగ్రహాన్ని రానున్న ఎన్నికల్లో చూడనున్నా రన్నారు. రాష్ట్ర బాగు కోసం పార్టీల కతీతంగా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ముందుకు రావాలి స్సన తరుణం వచ్చిందని పోలి వెంకట సుబ్బారెడ్డి తెలిపారు.

## తప్పుల ఓటరు జాబితాపై
# టీడీపీ నాయకుల నిరసన

**గాలివీడు, నవంబర్ 6(ప్రభాతవార్త):**

మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓటరు జాబితాలోని తప్పులపై మండల టీడీపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వెంకట నారాయణరెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలకు పైబడి మరణించిన వారిని ఇంతవరకు ఓటరు జాబితా నుంచి తొలగించలేదని డబుల్ ఎంట్రీలు యథాతథంగా వచ్చాయని, ఇతర పోలింగ్ కేంద్రాలలో వారిని సైతం తొలగించలేదని తెలిపారు. ప్రధానంగా ఓటర్ జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన వారు ఒకే డోర్ నెంబర్‌కు చెందిన వారు వివిధ పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు కావడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఎల్ఓలు నెలరోజుల పాటు ఇళ్లు తిరిగిన ఓటర్ పరిశీలన చేసినా కనీసం చనిపోయిన వారి పేర్లను కూడా తొలగించలేకపోవడం గమనార్హం అన్నారు. గాలివీడు గ్రామ పరిధిలోని బీఎల్ఓలు పోలింగ్ కేంద్రాలలో లేరని మాజీ సర్పంచ్ మహమ్మద్ రియాజ్ తెలిపారు. అనంతరం అందరూ కలిసి ఓటర్ జాబితాలోని తప్పొప్పులపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సత్యారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ మహబూబ్‌బాషా, మాజీ సర్పంచులు మహమ్మద్‌రియాజ్, చిన్నపరెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, కదిరెడ్డినాయుడు, చెన్నయ్య, నాగేంద్ర, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.




## ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలి : జెసి

2లో

## స్పందనలో ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్

కడప నవంబర్ 6, ప్రభాతవార్త



ప్రతి సోమవారం "స్పందన" కార్యక్రమంతో పాటు.. మండల స్థాయిలో నిర్వహిస్తున్న "జగనన్నకు చెబుదాం" అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరి గింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు తోపాటు జేసీ జి.గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీ లించి పార దర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదా రుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సిపివో వెంకటరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ వీరన్న, జిల్లా వ్యవసాయ అధికారి జేడీ నాగేశ్వరరావు, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్, డ్వామా, ఐసిడిఎస్ పీడిలు కృష్ణయ్య, యదుభూషన్ రెడ్డి, శ్రీలక్ష్మి, ఎస్సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, బిసి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, అదనపు డిఎమ్ హెచ్ఓడా. ఉమా మహేశ్వరరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

కడప నవంబర్ 6, ప్రభాతవార్త



కడప ఉక్కు పరిశ్రమకు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీ జరిగే రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని ఖాజీపేటలోని స్థానిక బాయ్స్ హాస్టల్‌లో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముగ్గురు మంత్రులు మూడు శంకుస్థాపన లు నాలుగు పునాదులు వేశారు కానీ కడప ఉక్కు పరిస్థితి ఉంది, నిధులు కేటాయించకుండా మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ఉత్తుత్తి హామీలు ఇచ్చా రు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకా శాలు కల్పించాలని దండు కట్టి మోసం చేస్తున్న పాలకులపై దండయాత్ర చేయాల్సిన అవసరం ఏర్పడింది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రవివర్మ, రాష్ట్ర మల మానాడు విద్యార్థి విభజన సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట రమణ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అభిరామ్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సురేంద్ర, రాష్ట్ర మాల మహానాడు విద్యార్థి విభజన సంఘం మండల నాయకులు గున్నం పాటి ఇస్రాయిల్, గున్నంపాటి సాల్మన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నన్ను తొలగించారనడం అవాస్తవం

కడప వైద్యవిభాగం, నవంబరు 6, ప్రభాతవార్త



తెలుగు యువత కడప నియో జకవర్గ అధ్యక్షునిగా దాదాపు 20 నెలల నుంచి పని చేస్తున్నాని మేకల వెంకటేష్ యాదవ్ తెలిపారు. గత 5 సంవత్సరాలుగా తెదేపాలో క్రియా శీల కార్యకర్తగా పని చేస్తున్నాను. ప్రస్తుతం నన్ను కొత్తగా వచ్చిన రెడ్డప్పరెడ్డిగారి మాధవి అక్క దగ్గర పోలేదు. మా నాయకులైన వి.ఎస్.అమీర్‌బాబు దగ్గర ఉండి వారితోనే కలిసి పార్టీ కార్యక్రమం లో పాల్గొంటున్నాని నన్ను తొలగించారని చెబుతున్న కొంత మందికి తెలియ జేస్తున్నానన్నారు. కడప ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి గారి పక్కన రాజగోపాల్‌రెడ్డి అనే వ్యక్తి 2019లో మా నాయకుడు అమీర్‌బాబు పోటీచేసి నప్పుడు ఇండిపెం డెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం ఆయన తెదేపా నుంచి సస్పెండ్ అయి ఉన్నారు. ఆయనను పక్కన పెట్టుకొని పత్రికా ప్రకటనలు ఇవ్వడం లోక ల్ వారికి నాన్‌లోకల్ వారికి తేడా ఏందో తెలుసు కోవాలని తెలియ జేస్తున్నాను అన్నారు. కొన్ని ముఖ్యమైన విషయాల గురించి విలేకరుల సమావేశంలో తెలుపు తానన్నారు.

## బండలాగుడు పోటీలో సజ్జ హాస్య చౌదరికి మొదటి బహుమతి

మైదుకూరు నవంబర్ 6, ప్రభాతవార్త

మైదుకూరు మండలం ధరణి తిమ్మాయిపల్లి గ్రామంలోని శ్రీ దిగంబర అవధూత కొండయ్యస్వామి 42వ జన్మదిన వేడుకల శుభసందర్భంగా సోమవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించారు. బండలాగుడు పోటీలల్లో జాక్ పాట్ విభాగానికి సంబంధించి మొదటి బహుమతి యస్.యస్.బుల్స్ సజ్జా హాస్య చౌదరి కూకట్‌పల్లి గ్రామం, హైదరబాద్ జిల్లాకు (ఛత్రపతి, భీముదు) 30 నిమిషాలలో 2,854.04 అడుగులు లాగి 3లక్షల రూపాయలు మొదటి బహుమతి దక్కించుకున్నారు. పి.ఆర్ మెమోరియల్ బుల్స్ పులగం తిష్ణ్ణ జస్విత రెడ్డి కుంచనపల్లే గ్రామం, గుంటూరు జిల్లాకు (హిట్లర్, పఠాన్) 1891 అడుగులు లాగి రెండవ బ్రహుమతి 2 లక్షల రూపాయల బహుమతి దక్కించుకున్నారు. జాక్ పాట్ విభాగానికి మొదటి బాహుమతి సాదించిన వారికి ఒక గోమాతను ఇవ్వడం జరిగిందని దేవన రమేష్‌రెడ్డి చిలుమురి కుమార్‌రెడ్డి ఇద్దరు కలిపి గోమాతను బహుమతిగా ఇవ్వడం జరిగిందని నిర్వహకులు తెలిపారు. మంగళవారం సీనియర్స్ ఎద్దుల పోటీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## క్రైస్తవ నమూనాను ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతి

కడప వైద్యవిభాగం, నవంబరు 6, ప్రభాతవార్త



మత సామరస్యంగా మూడు మతాలను సమానత్వంతో చూడాలని ముస్లిం కు హైందవులకు వారి మతాల నమూనాలను ఏర్పాటు చేసిన విధంగానే మరియాపురం నందు క్రైస్తవ నమూనాను కూడా ఏర్పాటు చేయాలని కథోలిక మతానికి చెందిన మరియాపురం సెయింట్ మేరీస్ కెథడ్రల్ విచారణ గురువులు రెవ ఫాదర్ బిరుసు రాజా, మాసాపేట విచారణ ఫాదర్ గుడిమీ దేవ సహాయం, ఆరోగ్యమాత సహాయ డైరెక్టర్ ఫాదర్ తలారి విల్సన్, ఎంపీఎస్ఎస్ఎస్ డైరెక్టర్ ఫాదర్ తలారీ బాలరాజు కోరారు. కార్యక్రమంలో సెయింట్‌జోసెఫ్ బాలుర హైస్కూలు కరస్పాండెంట్ రెవ ఫాదర్ సుధాకర్, ఫాదర్ అరుణ్, బ్రదర్ రవి, క్రైస్తవ నమూనా సాధన కమిటీ సభ్యులు మరియాపుర గ్రామ పెద్దలు, ఎండీ అల్ఫోన్స్ కల్లూరి ప్రసాద్, బాలయ్య, అల్లూరి జోజప్ప, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడలం ప్రసాద్, జ్యోతి, జార్జి, అరవింద్ పాల్గొన్నారు.

## విద్యార్థులను గ్లోబల్ స్టూడెంట్‌గా తీర్చిదిద్దాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 6, ప్రభాతవార్త



ఫౌండేషన్ లిటరసీ న్యూమారసీలో భాగంగా మహిళా శిశు సంక్షేమశాఖలో పని చేస్తున్న చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారులు సూపర్‌వైజర్లకు, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆరు రోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పథక సంచాల కులు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడు నుంచి 8 సంవత్సరాల వయసు గల పిల్లలందరూ తప్పకుండా చదవడం, రాయడం చతుర్విధ ప్రక్రియలను చేయ గలిగేలా చేయడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ మన్నారు. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, జ్ఞానం, లోకజ్ఞానం పెంపొందించే దిశగా భయం కన్నా భక్తి భావా లు మిన్నగా ఉండే విధంగా విద్యాబోధన జరగాలన్నారు. శిక్షణ కార్య క్రమానికి పర్యవేక్షకులుగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి, రామాంజనేయరెడ్డి, విజయలక్ష్మి, రీసోర్సు పర్సన్లు వ్యవహరించారు.

## ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలి

జెసి గణేష్‌కుమార్

కడప నవంబర్ 6, ప్రభాతవార్త

సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ హాలులో దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు.. తదితర అంశాలపై.. జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్,కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్,అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ , జి.ఎస్.టి జాయింట్ కమిషనర్ కల్పన, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవో,మండల అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు సంబంధించి కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ డివిజన్‌లలో బాణసంచా దుకాణదారులకు లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ధ్వని కాలుష్య నియంత్రణకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యలను తప్పక పాటిస్తూ.. సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ ఒక్క బాణసంచా దుకాణం నిర్వహిం చకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే షాపులను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో.. బాణసంచా విక్రయ కేంద్రాలకు పరిమిత సంఖ్యలో అనుమతులు ఇవ్వాలని సంబందిత అధికారులకు సూచించారు. ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా బాణసంచా దుకాణాలు నిర్వహిస్తే.. విక్రయదారులపై కేసులు నమోదు చేయాలని సంబందిత మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. ఆర్డీఓలు వారంలోగా.. అన్ని బాణసంచా తయారీ గోడౌన్లను, స్టాళ్లను పరిశీలించి.. అనుమతులు ఉన్నవాటికి పర్మిషన్లు, పర్మిషన్ ముగిసిన స్టాళ్లకు రెన్యూవల్ చేయించే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీఓలు మధుసూదన్, వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జిల్లా చీఫ్ ఫైర్‌ఆఫీసర్ సాయి ధర్మారావు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసిల్దార్లు, ఫైర్, రెవెన్యూ, పోలీసు, వాణిజ్య పన్నులశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నరాల రామారెడ్డికి గడియారం సాహితీ పురస్కారం

ప్రొద్దుటూరుఅర్బన్ నవంబర్ 6, ప్రభాతవార్త



స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో ఆదివారం రాత్రి రచన సాహిత్య వేదిక, గడియారం వారి కుటుంబం సం యుక్త ఆధ్వర్యంలో గడియారం వేంకటశేషశాస్త్రి 42వ సాహిత్య పురస్కార ప్రదాన సభను రచన సాహిత్య వేదిక అధ్యక్షుడు విహారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అవధాని నరాల రామారెడ్డికి గడియారం వేంకట శేషశాస్త్రి 42వ సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న యోగివేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి నరాల రామారెడ్డి వెయ్యికిపైగా అవధానాలు చేశారని, అమెరికాలో అవధాన కౌస్తుభ బిరుదుతోపాటు ఎంతో మంది ఆయనను పలు అవార్డులు బిరుదులతో సత్కరించారన్నారు. ఆయనకు గడియారం పురస్కారం ఇవ్వడం హర్షణీయమన్నారు.శతావధాని ఆము దాల మురళి మాట్లాడుతూ తొడగొట్టిన పండితుల మధ్య అవధానాన్ని అవలీలగా చేసి అందరి మన్ననలు పొందారన్నారు. డాక్టర్ మూలె రామమునిరెడ్డి తన గురు వైన రామారెడ్డి అవధానంలో దత్తపదులు, సమస్యలు, అప్రస్తుత అంశాలు ఎలా పూరించారనేది పద్య రూపంలో వివరించారు. కేంద్ర సాహిత్య అకాడమి పుర స్కార గ్రహీత డీకే చదువులబాబు, రచన సాహిత్య వేదిక ఉపాధ్యక్షుడు గడి యారం వెంకట శేషశర్మ, కార్యదర్శి డాక్టర్ భూతపూరి గోపాలకృష్ణ శాస్త్రి, కార్య వర్గ సభ్యులు అన్నవరం రామ్కు మార్, నంద్యాల సురేష్ కుమార్, కిశోర్‌కుమార్, గడియారం కుటుం బీకులు, సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ అసెస్‌మెంట్ పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థులు విజయభేరి



ప్రొద్దు టూరుఅర్బన్ నవంబర్ 6, ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షలో స్థానిక సాయి రాజేశ్వరికాలనీలో వుండే శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈ బ్రాంచ్ నుంచి అత్యధికంగా 154 మంది విద్యా ర్థులు క్యాట్ లెవల్ అర్హత సాధించారని, వీరిలో మ్యాటికి 59 మంది, ప్యాట్కి 41 మంది, చాటికి 54 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సమావేశానికి పాఠశాల ఏజియమ్ నాగిరెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజియమ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో వున్న సబ్జెక్టు స్కిల్ లే ఇలాంటి ఒలంపియాడ్ పరీక్షల ద్వారా బయటకు వస్తాయని తెలి పారు. విద్యార్థుల్లో అకడమిక్ అంశాలతో పాటు పోటీ పరీక్షలను ఎదుర్కొనే నైపుణ్యాలను అంశాలవారిగా వివరిస్తున్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ మురళీధర్ రావు అకడమిక్ డీన్ జనార్ధన్,సి బ్యాచ్ ఇంచార్జ్ విశ్వనాద్, కిషోర్, నరసింహులు, వైస్ ప్రిన్సిపల్ వాణాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## గీతాశ్రమ, విద్యాభివృద్ధికి భాస్కర్‌రరెడ్డి సేవలు ఎనలేనివి

ప్రొద్దుటూరుఅర్బన్, నవంబర్ 6, ప్రభాతవార్త



కృష్ణాలయ అభివృద్ధికి, విద్యాభివృద్ధికి మళయాళస్వామి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ శనివారపు భాస్కర్ రెడ్డి సేవలుఎనలేనివని అవధాని నరాల రామారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రెసి డెంట్ శనివారపు భాస్కర్ రెడ్డి, గంగాదేవి దంపతుల సంతాపసభ నిర్వహించి, ఆ దంపతుల చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలోని విద్యాసంస్థల నూతన భవన సముదాయాల నిర్మాణానికి కృషి చేశారన్నారు. వ్యాపార వేత్త సీవీ. సుబ్బారావు మాట్లాడుతూ ఆశ్రమ పూర్వ పీఠాధిపతి ఆదేశానుసారం ఆశ్రమ అభివృద్ధికి అహర్నిషలు పాటు పడ్డారన్నారు. శారదా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సురేష్ బాబు రెడ్డి మాట్లా డుతూ భాస్కర్‌రెడ్డి జీవించి ఉన్నప్పుడే ఆశ్రమంలో డి.ఈడి, బి.ఈడి కళాశాలలను పునరుద్దరించ డానికి ప్రయ త్నించారన్నారు. కార్యక్రమంలో డిఎడ్, డిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ధనరాజ్, డాక్టర్ నల్లం నాగేశ్వరరావు, శ్రీకృష్ణ ఓరియంటల్ హైస్కూల్ హెచ్‌ఎం సుదీర్ కుమార్, ఎలిమెంటరి పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వరమ్మ, వేదవ్యాస డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి, ఆశ్రమంలోని విద్యాసంస్థల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

కడప వైద్యవిభాగం, నవంబరు 6, ప్రభాతవార్త:



ఐటీఐ నందు అప్రెంటీస్ చేసే 12 సంవత్సరాలుగా నిరుద్యోగులుగా పెయిం టింగ్, మేస్త్రీ పనులు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నామని ఇప్పటికైనా ఆర్టీసీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బాధితులు సయ్య ద్ రఫీ, షేక్‌షావలీ, బాబు, ప్రకాష్, రఘునాథ్ బాధను వ్యక్తం చేశారు. సోమవారం వైఎస్ఆర్‌సీపీ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐటీఐ నందు అప్రెంటీస్ చేసి ఉత్తీర్ణత పొందినా ఇంత వరకు ఎటువంటి ఉద్యోగం అందక తమ కుటుంబాలను పెయింట్, బేల్దారి పనులు చేసుకుంటూ పోషిం చుకుం టున్నామన్నారు. ఇప్పటికైనా అవకాశం కల్పించకపోతే వయో పరిమితి కూడా పూర్తయి దేనికి పనికిరామన్నారు. కావునా ఆర్టీసీలో అవకాశం కల్పించి తమను ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా ఎదగడానికి టైలరింగ్ ఎంతో దోహదపడుతుందని అన్నమయ్య జిల్లా వైఎస్ ఆర్ సీపీ అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని స్థానిక ఎంపీడీవో సభా భవనంలో రూరల్ కింగ్‌డమ్ డెవలప్ ఆర్గనైజేషన్ వారి సౌజన్యంతో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యల అధ్యక్షతన నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్‌ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా 50% సబ్సిడీతో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసిందని తద్వారా ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. కుట్టుమిషన్ సర్టిఫికెట్ ఉన్న అర్హులైన ప్రతి మహిళ కూడా జగనన్న ప్రభుత్వం ప్రతి ఏటా రూ.10వేలు నగదును కూడా వారి ఖాతాలో జమ చేస్తున్నారనే విషయం ఆయన వారికి గుర్తు చేశారు. అనంతరం మహిళలకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్య క్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప మండ లాల అధ్యక్షులు సమరసింహారెడ్డి, సర్పంచులు రమణయ్య, వెంకటనారా యణ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, జగన్ మోహన్‌రెడ్డి, శంకర్ నాయుడు, ఉపసర్పంచ్‌లు రాజారెడ్డి, సంజీవరెడ్డి, రవి ఆచారి, మైనార్టీ నాయకులు జాకీర్, గోరా, చాన్‌బాషా, ఖాజా, బాబ్‌జాన్, సాహెబ్, అబ్దుల్ నబీ, రూరల్ కింగ్‌డమ్ డెవలప్ ఆర్గనైజర్ ఛైర్మన్ రాధాకృష్ణ, సిబ్బంది మురళీకృష్ణ, హరినాథరెడ్డి, రంగయ్య, పరశురాం, అనంతరాజు, మహిళలు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని వినతి

కడప వైద్యవిభాగం, నవంబరు 6, ప్రభాతవార్త



కలెక్టరు చట్ట సభల్లో బీసీ మహిళలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని సోమవారం వినతిపత్రాన్ని బీసీ మహిళా సంఘం నాయకురాల్లు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించి సమాజంలో స్త్రీలకు సరైన గుర్తింపు ఇచ్చి హక్కులు కల్పించడం హర్షణీయమని దేశంలో 30 కోట్లకు పైగా ఉన్న వెనక బడిన తరగతులకు చెందిన ఓబీసీ మహిళలను గుర్తించి ప్రస్తావించకపోవడం బాధాకరమని కేవలం 10శాతంలోపే ఓబీసీ మహిళలు ప్రభుత్వ ఫలాలను పొందుతున్నారని తెలిపారు. బీసీ మహిళలపై వేధింపులు నివారణ చట్టాన్ని తక్షణం కేంద్రం అమలు చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ, పీజై జింకా జయలక్ష్మి, ధనలక్ష్మి, జిల్లా ఉపా ధ్యక్షులు పల్లెసుధాకర్, జిల్లా గౌరవ సలహాదారులు సుంకేసుల ఖాదర్ బాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు పాల్గొని జిల్లా డీఆర్‌ఓకు వినతిపత్రం సమర్పించారు.

## తెదేపాకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

– 40 కుటుంబాలు తెదేపాలో చేరిక

కడప వైద్యవిభాగం, నవంబరు 6, ప్రభాతవార్త



కడపలో తెదేపాకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వైసీపీ చేస్తున్న అరాచక పాలనను అంతం చేసేందుకు టీడీపీలో భారీగా చేరుతున్నారని టీడీపీ కడప ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం 40 కుటుంబాలకు తెదేపా కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి బాబుతో నేను, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి తెదేపా మేనిఫెస్టోతో ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. నగరంలో విస్మరించిన సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో కట్టించిన టిక్కో ఇళ్లకు వైసీపీ రంగులు వేశారు తప్ప ఇంతవరకు వారికి అప్పగించలేదని అద్దె ఇళ్లలో మగ్గుతున్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరం

– అమీర్‌బాబు, లక్ష్మీరెడ్డి, మన్‌మోహన్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, నవంబరు 6, ప్రభాతవార్త



రాష్ట్రం అతలాకుతలం అవుతోందని ఇటువంటి తరుణంలో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు పాలన ఎంతో అవసరమని తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు, ఆలంఖాన్‌పల్లె తెదేపా సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కడప నగరంలోని 47వ డివిజన్ ఇన్‌ఛార్జి మరాఠివీధి నబీకోట ప్రాంతాల్లో డివి జన్ ఇన్‌ఛార్జిలు వీరభద్రయ్య, నబీకోట శ్రీనివాసుల ఆధ్వర్యంలో బాబు సూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పని తీరు వివరిస్తూ రాష్ట్రానికి చంద్రబాబు అవసరం ఉందంటూ ప్రచారం చేశారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ నబీకోట, మరాఠివీధిలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అమరావతిని చిన్నాభిన్నం చేశారని రాజధాని పున నిర్మాణం చేయాలంటే చంద్రబాబు పాలన రావాలన్నారు. అనంతరం చంద్ర బాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో నాయకులు ఆమూరి బాలదాసు, కొండా సుబ్బయ్య, మేకల వెంకటేష్‌యాదవ్, అడ్వకేట్ లిం గాల శివశంకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, జయరాంరెడ్డి, వెంకటేష్, పిచ్చయ్య, సుధా కర్‌రెడ్డి, మురళీ, ఏలియా, నాజర్ అలీ, మామిళ్ల శివ, రవిశంకర్ యాదవ్, రాజు యాదవ్, రవిశంకర్, రమేష్, సత్తార్, శేఖర్, మహిళా నాయకురాలు స్వర్ణలత, నిర్మలా, మల్లేశ్వరి, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

కడప ఎడ్యుకేషన్, నవంబరు 6, ప్రభాతవార్త:



నవంబరు 9వ తేదీన మదనపల్లె లో జరగనున్న రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు కడప నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి తెలిపారు. వీరు ఈనెల 4వ తేదీన కడప నగరంలోని విద్యామందిర్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అండర్-14,17 బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పీడీ వెంకటసుబ్బమ్మ, ఉమామహేశ్వరిలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు చంద్ర మౌనిక, వెంకట మౌనిక, నందిని, హర్షిని, సింధు, శరణ్య, దేవిరెడ్డి, సాయి అమృత వర్ధిని, అర్చన చంద్రిక రిజ్వానా, మాబి, ప్రసన్న, సాయికళ, రజియా ఉన్నారు.

## అకడమిక్ క్యాలెండర్ అమలుపరచాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 6, ప్రభాతవార్త

ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అకడమిక్ క్యాలెండరును తప్పనిసరిగా అమలుపరచాలని అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యాభ్యాసం జరగాలని పాఠశాల ప్రాంతీయ సంచాలకులు జోన్-4 ఎంవీ కృష్ణారెడ్డి ఆదేశించారు. కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల నాగరాజుపేట కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్జేడీ పాఠశాలలో టీచర్లు లెసెన్ ప్లాన్, ఉపాధ్యాయులు టీచర్ల డైరీలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితా, సుధారాణి, ప్రాథమిక పాఠశాల టీచర్ నిరంజన్ ప్రభు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## జగన్ ప్రజా సంకల్ప పాదయాత్ర భవిష్యత్‌తరాలకు ఆదర్శం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 6, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా చేసిన ప్రజాసంకల్ప పాదయాత్ర భవిష్యత్తు రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి వైసిపి శ్రేణులతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అనేక రాజ్యాంగ పదవులను కట్టబెట్టి రాజ్యాధికారం కల్పించారన్నారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, మానవతా విలువలతో తాను చేసిన ఆర్థిక సహాయం, నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలే తమను విజయ తీరాలకు చేరుస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి పల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కాకర్ల నాగేశేషారెడ్డి వరికూటి ఓబులరెడ్డి కమల్ భాష మల్లికార్జున యాదవ్ వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు జింకా విజయలక్ష్మి కొండా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో వరద

ప్రొద్దుటూరు నవంబర్ 6, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధిలోని శ్రీనివాసపురంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పాల్గొన్నారు ఈ సంద ర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రవేశ పెట్టే పథకాల గురించి వివరిస్తూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసే అరాచక పరిపాలనను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంట సాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పుల్లయ్య, మల్లెల భరత్ రెడ్డి, రబ్బా నరేష్, ద్వారక నాథ్ రెడ్డి, ధనుంజయ ఆచారి, పెండేకంటి ఆచారి, మార్తల వరప్రసాద్ రెడ్డి, మల్లెల భాస్కర్ రెడ్డి, నరసింహ, భగత్ సింగ్ కాలనీ శంకర్, మార్తల వెంకట సుబ్బారెడ్డి, మార్తల రాఘవ రెడ్డి,ధనియాల ఈశ్వర్ రెడ్డి, ధనియాల రాఘవ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గోపవరం లక్ష్మణ్, రమణ, గాలి భాస్కర్ రెడ్డి, దేవి రెడ్డి జయరామ్ రెడ్డి, సాకం నాగేశ్వర్ రెడ్డి, ఎక్స్ ఆర్మీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ కబడ్డీ జట్టుకు గౌతమీ కళాశాల విద్యార్థిని ఎంపిక

ప్రొద్దుటూరు నవంబర్ 6, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి విభాగం నందు నాలుగు సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బి రోజా జేఎన్టీయూ అంత ర్ కళాశాలల మహిళా కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాకాంతం తెలిపారు. ఈనెల 1న తిరు పతిలోని శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూ అంతర కళాశాలల కబడ్డీ పోటీలు నిర్వహిం చారన్నారు ఈ పోటీలలో గౌతమి కళాశాల విద్యార్థిని బి.రోజా జట్టుకు ఎంపికకావడం అభినందనీయమన్నారు. రోజా గత సంవత్సరం జెఎన్టి యు ఏ జోన్ మహిళా కబడ్డీ జట్టుకు హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికై ప్రతిభ కనబరిచిందన్నారు. రోజా చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ మంచి ప్రతిభ కన బరచడంపై కళాశాల యాజమాన్యం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి కో- డైరెక్టర్ శైలుష ఫిజికల్ డైరెక్టర్ జి.ఓబయ్య వివిధ విభాగధిపతులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాలభవిత కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు నవంబర్ 6, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో నిర్మించిన బాల భవిత కేంద్ర నూతన భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పిల్లల చికిత్సకు ఏర్పాటు చేసిన పరికరాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కడప రిమ్స్ తర్వాత బాల భవిత కేంద్రం ప్రొద్దుటూరులో ఏర్పాటు సంతోషకరమన్నారు ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే పుట్టిన బిడ్డల నుండి 18 ఏళ్ల వరకు ఉన్న పిల్లలకు శారీరక మానసిక రుగ్మతలను తొలగించి బాగు చేయడమేనని తెలిపారు. పుట్టుకతో చాలామంది పిల్లలు అవయ వాలు సరిగా ఏర్పడక కళ్ళు కాళ్ళు మెదడు తదితర శరీరంలోని అవయవ సరలి సరిగ్గా లేకపోయినా పిల్లలకు చికిత్స అందించి అన్ని విధాలుగా పిల్లలు ఎదిగేంత వరకు. మానసిక శారీరక రుగ్మతలు, గుండె చికిత్స వరకు కార్పొరేట్ ఆసుపత్రు లకు సిఫారసు చేస్తానన్నారు సిఫారసు చేస్తారన్నారు. ఉగ్మతలు గల పిల్లలకు చికిత్స పొందేందుకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు ఆసుపత్రి సూపరిండెంట్ వైద్యులు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## జగన్ సంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తి

ప్రొద్దుటూరు నవంబర్ 6, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నాడు చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర 6 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక వైసీపీ నేతలు మైదుకూరు రోడ్డులోని డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని ప్రజల జీవన విధానంలో సమూలమైన మార్పులు తేవాలన్న దృఢ సంకల్పంతో యాత్ర కొనసాగించాలన్నారు అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత సీఎం జగన్ అన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ నాగశేషా రెడ్డి, రాజుపాలెం మండల ఇంచార్జ్ గుద్దేటి రాజారాంరెడ్డి, సోములవారిపల్లి మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, వెంకటేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలు లేక ఎండుతున్న పంట పొలాలు

జమ్మలమడుగు, నవంబరు 6, ప్రభాతవార్త:



పెద్దముడియం మండలం ఉలవపల్లె గ్రామంలో సోమవారం వర్షాలు సరిగా లేక ఎండిపోతున్న మిరప పంటను రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్‌ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డిలు వ్యవసాయాధికారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు దెబ్బతిన్న పంటను మొత్తం నివవేదిక తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఉలవపల్లె గ్రామ రైతులు, పెద్దముడియం మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# జగన్ పాదయాత్ర ఓ చారిత్మాత్మకం

## ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**మదనపల్లె, నవంబర్ 6 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని నవాజ్‌బాషా తెలిపారు. పాదయాత్ర ప్రారంభమై ఆరేళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భంగా సోమవారం తట్టివారిపల్లె వద్ద ఉన్న వైస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి సంబరాలు జరిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నవరత్నాల పేరుతో నేరవేర్చుతోందన్నారు. 2019 ఎన్నికల్లో 151అసెంబ్లీ స్థానాలు గెలిపించి తిరుగులేని విజయాన్ని ఇచ్చారన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి ప్రజలు దీవెనలతో మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కావడనం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ, శివయ్య, భానుప్రకాష్, రేణుక, శారదారెడ్డి, కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, నాయకులు రఫి, షరీఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలికిరిలో వైసీపీ నాయకుల సంబరాలు

**కలికిరిలో, నవంబరు 6, ప్రభాతవార్త:**



కలికిరి మండలంలో వైసీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేపట్టి నేటికి ఆరు సంవత్సరాలు పూర్తి కావడంతో వైసీపీ నాయకులు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. తమ నాయకుడు పాదయాత్ర చేపట్టి ఆ పాదయాత్రలో నేరుగా ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రస్తుతం వాటిని పరిష్కరిస్తూ మంచి మహానేతగా ఎదగడం జరిగిందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, కలికిరి పంచాయతీ వార్డు మెంబర్ వేంపల్లె ఖాదర్‌బాషా, కలికిరి మండలం మైనార్టీ నాయకుడు ఎస్.హనీఫ్, పంచాయతీ వార్డు మెంబర్ అజయ్, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, జిల్లా వైసీపీ విద్యార్థి నాయకుడు ఎన్.నరేష్, వైసీపీ యువనాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలికిరిలో శాంతి ర్యాలీ విజయవంతం

**కలికిరిలో, నవంబరు 6, ప్రభాతవార్త:**



కలికిరిలో సోమవారం పాలస్తీనాకు మద్దతుగా హిందూ ముస్లిం సోదరులు నిర్వహించిన శాంతి ర్యాలీ విజయవంతమైంది. ఈ సందర్భంగా జమియత్ ఉల్మా ఏ హింద్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ముస్తఫా హజరత్ మాట్లాడుతూ ఇజ్రాయెల్ యుద్ధానికి వ్యతిరేకంగా పాలస్తీనాలో సామాన్య ప్రజలపైన, ఆసుపత్రులపైనా, చిన్నపిల్లలపై బాంబుల వర్షం కురిపిస్తున్నారు. యుద్ధంలో ఇప్పటికి 11వేల మంది మృతి చెందడం జరిగింది. 4వేల మంది చిన్న పిల్లలు మృతి చెందగా 3500 మంది రక్తగాయాలకు గురయ్యారు. దీంతో చలించిన హిందూ ముస్లిం సోదరులు కలికిరిలో పాలస్తీనాకు మద్దతుగా పాలస్తీ నా ప్రజలకు శాంతి జరగాలని శాంతి ర్యాలీ జమియా మసీదు నుంచి కలికిరి క్రాస్ 4 రోడ్ల కూడలి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలస్తీనా ప్రజలకు మద్దతుగా వారికి మంచి జరగాలని ప్రార్థనలు చేశారు. దీంతో ర్యాలీ విజయవంత మైంది. ఈ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కలికిరి ఎస్సై ఎస్.కె.రహీముల్లా బందోబస్తు చర్యలు చేపట్టారు. దీంతో ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది. ర్యాలీలో కలికిరి జమియత్ సదర్ హాఫీజ్, సయ్యద్ జాఫర్ హజరత్, సి.మహబూబ్‌బాషా, ఫైజాన్, కరీముల్లా హజరత్, అలీ హజరత్, వలీవుల్లా హజరత్, మసీదుల ముతవల్లీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కలికిరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

**కలికిరిలో, నవంబరు 6, ప్రభాతవార్త:**



రాష్ట్ర స్థాయిలో జరగనున్న ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీలకు కలికిరి మండల కేంద్రంలో ఉన్న చదివేవాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని హసీని ఎంపికయ్యారు. ఇటీవల తిరుపతిలో తుమ్మలకుంట స్టేడియంలో జిల్లా ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కలికిరి చదివేవాండ్లపల్లె పాఠశాల విద్యార్థిని పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి పోటీలలో రాణించింది. అండర్ ఇయర్ మాసంలో వంద మీటర్ల పరుగు పందెంలో తన ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా చిత్తూరు తరుపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైంది. విద్యార్థిని ఎస్.హసీనిని మంచి క్రీడాకారిణిగా చదివేవాండ్లపల్లె పాఠశాల పీఈటీ రఘు తీర్చిదిద్దడంతో విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన హసీనిని ప్రధానోపాధ్యాయుడు సంపత్, ఎంఈవో కరీముల్లా, ఉపాధ్యాయుడు ముబారక్, మండలంలోని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు తీర్చి దిద్దాలని పలువురు కోరుతున్నారు.

# సామాజిక బస్సు యాత్రకు జనతరంగమై తరలిరండి

## – వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర

**తంబళ్లపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువులో ఈ నెల 10న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సారథ్యంలో జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రకు మండలంలోని వైకాపా శ్రేణులు జనతరంగమై తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షుడు చౌడేశ్వర పిలుపునిచ్చారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వైకాపా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 56 నెలల వైకాపా ప్రజారంజక పాలనపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మరో మారు వారి ఆశీర్వాదం కోసం చేస్తున్న ఈ బస్సు యాత్ర ప్రతి వైకాపా కార్యకర్త విజయవంతం చేయడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, పెద్దిరెడ్డి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టపాసుల దుకాణాలకు 24 ధరఖాస్తులు

**ములకలచెరువు, నవంబర్ 6 ప్రభాతవార్త :**

ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం పరిధిలో టపాసుల దుకాణాలకు 24 దరఖాస్తులు వచ్చినట్లు ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జ్ అధికారి శివప్ప తెలిపారు. ములకలచెరువు 8, పిటిఎం 3, బి.కొత్తకోట 5, తంబళ్లపల్లె 3, పెద్దమండ్యం 3, బుకాయలకోట 2 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులు చేసుకొన్న వారు ప్రభుత్వ నిబంధనల మేరకు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

**కేవి.పల్లె, నవంబరు 06 ప్రభాతవార్తః**



స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్ఎంలకు ఎంఈఓ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో బాలికలకు బాల్యవివాహాల వన కలిగే సమస్యపై అవగాహన కల్పించాలని తెలిపారు. చిన్న వయస్సులోనే వివాహాలను చేసుకోవడం వలన వచ్చే ఆరోగ్య సమస్యలను మానసిక ఆర్థిక సమస్యలను గురించి అవగాహన కల్పించారు. చట్టపరంగా కూడా ఈవివాహాలు నేరమని శిక్షలు ఉంటాయని తెలిపారు. 112, 1098వంటి ఉచిత కాల్ సెంటర్ నెంబర్‌లపై విరివిగా అవగాహన కల్పించాలని తెలిపారు. రెండవ ఎంఈఓ సుబ్రమణ్యంరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు బాధ్యతగా విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈసమావేశంలో ఎంఈఓ రెడ్డిబాషా, సుబ్రమణ్యంరెడ్డి, నోడల్ హెడ్మాస్టర్ వైవి.రమణ అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణకై జీపు జాత ప్రారంభం

## ఆర్ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్

**పీలేరు, నవంబరు 06 ప్రభాతవార్తః**



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రెవల్యూషనరీ స్టూడెంట్సు యూనియన్ ఆధ్వర్యంలో అన్నమయ్య, కడప జిల్లా వ్యాప్తంగా జీపుజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ జీపుజాత పీలేరు రావడంతో పట్టణంలోని ప్రభుత్వ వసతి ప్రాంగణంలో విద్యార్థులతో సమావేశమైయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆర్ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ వసతిగహాల్లో చదువుతున్న విద్యార్థులు నిత్యం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. రెగులర్ వార్డెన్సు లేక ఇన్చార్జిలతో ప్రభుత్వం నెట్టుకొస్తుంది. దీంతో విద్యార్థులపై పర్యవేక్షణ కరువై నిత్యం విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వసతిగహాల్లో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారు. పెరిగిన ధరలు అనుకూలంగా హైస్కూల్ వసతిగహ విద్యార్థులకు నెలకు రూ.3వేలు, కళాశాల విద్యార్థులకు రూ.4వేలు మెస్‌చార్జీలు పెంచాలని అలాగే బాలురకు నెలకు రూ.500, బాలికలకు రూ.600లు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్నమయ్య, కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూరిభా బాలికల విద్యాలయాలు, గురుకుల పాఠశాలలలో సిబ్బంది కొరత వేదిస్తుంది. పాటశాలలో ఆటలు, పాటలు, సాంస్కతిక కార్యక్రమాలు ఏమీ లేకుండా కార్పోరేట్ పద్దతిలో బట్టిపట్టించే చదువులతో వారు ఆశాస్త్రీయ పద్దతిలోకి విద్యాబోధనలనుమార్చి మానసిక ఒత్తిడికి గురిచేసే విద్యార్థులను ఎటువంటి నైపుణ్యం లేని వారిగా తయారుచేస్తున్నారు. అంతేకాకుండా కేజీబీవీలో ప్రారంభమైన ఇంటర్‌కోర్సులకు అధ్యాపకులను నియమించడం లేదు. శాస్త్రీయత ప్రతిపాదిక ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయకుండా కాంట్రాక్టు, గెస్టు టీచర్లతో మమ అనిపిస్తుంది. ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు, భర్తీచేకపోవడం వలన విద్యార్థులకు సిలబస్ పూర్తికావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నాడునేడు పేర్లతో పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నామని చెప్పి రంగులు వేసి ఆర్బాటాలు చేస్తుంది. విద్యాదీవెన, వసతిదీవెన సక్రమంగా రాకపోవడం వలన ఆభారం విద్యార్థుల మీద పడుతుంది. జీవో నెంబరు 77 తీసుకువచ్చి ప్రయివేటు కళాశాలలో పీజీ చదవే విద్యార్థులకు విద్య, వసతి దీవెనలు రద్దు చేస్తారు. ఇంటర్‌షిప్ అని విద్యార్థుల కోరిక మేరకు కాకుండా పరీక్షలతో సర్టిఫికేట్లతో దానిని ముడిపెట్టి విద్యార్థులకు ఇష్టం లేకున్నా వారితో చేరి చేయించుకుంటున్నారు. దానికి ఎటువంటి సర్టిఫికేట్ ఇవ్వడం లేదు. ఏడాది మొత్తం డిగ్రీ వ్యవస్థను నాశనం చేసే విధంగా హానర్సు డిగ్రీ పేరుతో మెసేజ్ – మైనర్ సర్టిఫికేట్ విధానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థులకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నారు. ఈకార్యక్రమంలో జీపుజాత బందం హరి, శివ, మహేష్, వంశీ, వీరాంజనేయులు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో బిఎల్ఓలు బేష్

**ములకలచెరువు, నవంబర్ 6 ప్రభాతవార్త :**

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండలంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో బిఎల్ఓలు పనితీరు బేష్ అంటూ తహశీల్దార్ శ్రీనివాసులు ప్రశంసించారు. మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను ముమ్మరంగా పర్యటించి పర్యవేక్షించారు. నూతన ఓటర్ల నమోదుకు ప్రాధాన్యత ఇవ్వాలని అదే విధంగా డబుల్ ఎంట్రీలు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి షిఫ్టింగ్ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు తొలగింపుపై దృష్టి సారించాలన్నారు.ఏదైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమం నిష్పక్షపాతంగా జరగాలని సూచించారు. బిఎల్ఓలున పోలింగ్‌స్టేషన్ లో ఉండి ఫిర్యాదులు తీసుకోవాలన్నారు. బిఎల్ఓలు, విఆర్ఓలు పాల్గొన్నారు.

# మృతురాలి మరణవాంగ్మూలంతో కేసు నమోదు

**రామసముద్రం, నవంబర్ 6 ప్రభాతవార్త :**

మృతురాలు జ్యోతి మరణ వాంగ్మూలంతోనే కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. గత మూడు రోజుల క్రితం కాప్పల్లె పంచాయితీలో జ్యోతి అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొన్న విషయం విధితమే. ఈ కేసులో రెడ్డమ్మ, విజయకుమారిపై కేసు ఉద్దేశపూర్వకంగా పెట్టారని వారిని అరెస్టు చేయడం దారుమణమంటూ కాప్పల్లె, బైరాజుపల్లె గ్రామస్థులు పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ జ్యోతి తన చావుకు కారణం వీరేనని చెప్పి లేఖరాసి పెట్టి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి కుటుంబసభ్యులు లెటర్‌తో పాటు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఆమె మరణ వాగ్మూలం, లెటర్ ఆదారంగా కేసు నమనోదు చేసి విజయకుమారి, రెడ్డమ్మలను అరెస్టు చేసి కోర్టులో హజరుపరిచామని గ్రామస్థులకు తెలిపారు. దీంతో రెండు గ్రామ ప్రజలు వెనుదిరిగి పోయారు.

# మల్లయ్యకొండ మహాశివునికి నాగాభరణం వితరణ

**తంబళ్లపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన మహాశివునికి చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చంద్ర మాకులపల్లి పంచాయతీ ఎల్ఆర్ భయలు చెందిన మల్లికార్జున నాయుడు, ప్రజ్వల దంపతులు స్వామి వారికి సుమారు రూ.80వేలు విలువ కలిగిన వెండి నాగాభరణం వితరణ చేశారు. సోమవారం మల్లికార్జున నాయుడు దంపతులు నాగాభరణాన్ని కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఈవో రమణకు అందజేశారు. ఛైర్మన్, ఈవో దాతల పేరిట ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు శాస్త్రోక్తంగా స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలతో సహస్ర నామార్చన నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. దాతలు మల్లయ్యకొండ ఈ స్థాయిలో అభివృద్ధి చెందడం పై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కృషిని ప్రశంసలతో ముంచెత్తారు.

# వాలంటీర్ల పోస్టులకు ధరఖాస్తులు చేసుకోండి

**మదనపల్లె, నవంబర్ 6 ప్రభాతవార్త :**

మున్సిపాలిటి పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటీర్ల పోస్టులకు అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ప్రమీల ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలో అమ్మచెరువుమిట్ట-2, ఎన్‌వీఆర్‌వీధి-1, సుభాష్‌రోడుడ-2, శాస్త్రీవీధి -2, దేవలంవీది -1, బాకావానితోట -1, గాందీపురం-1, ప్రశాంత న్‌గర్-1, నీరుగట్టువారిపల్లె-1, రామిరెడ్డిలేవుట్‌లో 3 మొత్తం 15 వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీరు ధరఖాస్తులు 7నుంచి 13వ తేది వరకు స్వీకరింపబడుతాయన్నారు.

# అక్రమ ఓట్లు తొలగింపుకు చర్యలు తీసుకోండి

## స్పందనాలో ఆర్డీఓకు నాయకులు వినతి



**మదనపల్లె, నవంబర్ 6 ప్రభాతవార్త :**

పట్టణంలో అక్రమంగా ఉన్న ఓట్లు తొలగింపుకు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం స్పందనలో ఆర్డీఓ ఎంఎస్.మురళికి విన్నవించారు. ఈ సందర్భంగా నాయకులు నాగూరువల్లీ, వేమయ్య, ప్రసాద్, నాగమణి, హరిబాబులు మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ప్రజలు మార్పులు, చేర్పులు చేసుకునే ఉద్దేశ్యంతో ఎన్నికల కమీషన్ రెండు రోజుల క్రితం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో బాగంగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషాతో కలసి పలు ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను పరిశీలించామన్నారు. ఎన్‌వీఆర్ లేవుట్‌లోని ఓ ఇంటిలో 40 ఓట్లు ఉండగా గుర్తించడం జరిగిందన్నారు. బిఎల్ఓలు ఆ ఓట్లు తొలగించాలని కోరగా నామమాత్రంగా కొన్నిమాత్రమే తొలగించడం జరిగిందన్నారు. పట్టణంలో అనేక ప్రాంతాల్లో అక్రమ ఓట్లు ఎక్కువుగా ఉన్నాయన్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి అక్రమ ఓట్ల తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాలు, హరిబాబు, ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెబాట

## కార్మిక నాయకులు అదికారులకు విన్నపం

**మదనపల్లె, నవంబర్ 6 ప్రభాతవార్త :**



మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 20నుంచి సమ్మెబాట చేపడుతామని రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వర్రి సురేష్‌కుమార్, నాగరాజులు హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన స్పందనాలో వీరు అధికారులకు సమస్యలను విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై అనేక పర్యాయాలు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోతోందన్నారు. 15రోజుల్లో సమస్యలు పరిష్కారం చేయకపోతే నిరవధిక సమ్మె చేపడుతామన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పట్ల కమీషనర్, ఛైర్మెన్‌లకు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని విన్నవించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, శంకర్, ప్రసాద్, లోకేష్,పుష్ప,సలీమాబీ, శేఖర్ పాల్గొన్నారు.

# 8న విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

**రామసముద్రం, నవంబర్ 6 ప్రభాతవార్త :**



విద్యాసంస్థల బంద్‌కు ఈనెల 8న పిలుపు ఇచ్చినట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. కడప ఉక్కుప్యాక్టరీ ఏర్పాటు, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం ఈ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన విరమించుకోవాలన్నారు. వెనుకబడి రాయలసీ మ ప్రాంతంలో కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని, విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. ఇందుకు నిరసనగా 8న విద్యాసంస్థల బంద్‌కు పిలుపనునిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో బనాలయ్య, రాజేష్, వెంకటేష్, సురేష్, వెంకట్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**నిమ్మనపల్లె, నవంబర్ 6 ప్రభాతవార్త :**



నిమ్మనపల్లె మండలం రాచవేటివారిపల్లె పంచాయితీలో రాజు అనే వ్యక్తి నాటుసారా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. ఇతనితో పాటు 20లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని తెలిపారు. ముద్దాయిని కోర్టుకు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకొన్న అధికారులు



**బి.కొత్తకోట, నవంబర్ 6 ప్రభాతవార్త :**

అన్నమయ్యజిల్లా తంబళ్ళపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండల పరిధిలో బాలసానివపల్లెలో ఓ బాల్యవివాహాన్ని అధికారులు అడ్డుకొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. సోమవారం బి.కొత్తకోట గ్రామ పంచాయితీలోని బాలసానిపల్లెలో నరసింహులు, రాధ దంపతుల కుమార్తె స్పందన మైనర్ బాలికకు బల్యవివాహం జరుపుతున్నట్లు 1098నెంబర్(చైల్డ్‌హెల్ప్‌లైన్)కు సమాచారం వచ్చింది. వెంటనే స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు, మండల అధికారుకు సమాచారం అందించి హుటాహుటిన మహిళా శిశుసంక్షేమశాఖ అధికారి భాగ్యమ్మ, సూపర్‌వైజర్ గౌరీదేవి, ఎస్ఐ రామ్మోహన్ అదేశాల మేరకు మహిళా కానిస్టేబుల్ కావ్య, శేఖర్, విఆర్ఓ అమరనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు వివాహాన్ని ఆపి బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. 18ఏళ్ళు నిండని బాలికకు వివాహం చేస్తే చేసినవారికి, చేసుకొన్న వారికి రెండేళ్ళు కఠిన కారాగార జైలుశిక్ష దీంతోపాటు లక్ష రుపాయలు జరిమానా విధంచడం జరనుగుతుందని తెలిపారు. బాల్యవివాహాలు చేయడం చట్టరిత్యానేరమని తెలిపారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసే 1098, 112, 100, 181 గల నెంబర్‌లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం అధికారులు బాలిక తల్లిదండ్రులైన నరసింహులు, రాధమ్మలు తమ కుమార్తెకు 18ఏళ్ళు నిండేవరకు వివాహం చేయబోమని తెలిపారు. దీంతో అదికారులు వెనుదిరిగారు.

# గిడ్డంగివారిపల్లెలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ

**వేంపల్లె, నవంబర్ 6, ప్రభాతవార్త ః**



వేంపల్లె మండలంలోని గిడ్డంగివారిపల్లెలో సోమవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టీడీపీ నాయకులు రఘునాథరెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు, టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుండి అపూర్వమైన స్పందన వచ్చిందని, బాబు అరెస్టుపై ప్రజలు అయ్యో పాపం అంటున్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల కన్వీనరు రామమునిరెడ్డి, గిడ్డంగివారిపల్లె గ్రామవాసులు గోపాల్‌రెడ్డి, శివసాగర్‌రెడ్డి, బక్కన్నగారిపల్లె నాయకులు గణేష్‌నాయక్, గువ్వల మురళి, నందిపల్లె రామగంగిరెడ్డి, గంగిరెడ్డి, వేంపల్లె మండల ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్, మడకా శ్రీనివాసులు, డక్కా రమేష్, నామా వేమకుమార్, షేక్ ఇలియాస్, గోటూరు నాగభూషణం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు సత్కారం

## ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఘన సన్మానం



**బద్వేలు అర్బన్ , నవంబర్6 ప్రభాతవార్త :**

బద్వేలు వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ బోర్డు ఆఫ్ డైరెక్టర్‌గా నియమితులైన వల్లంకొండు వెంకటరమణ, సతీమణి ధనలక్ష్మిని సోమవారం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, స్టేట్ ఉపాధ్యక్షురాలు గంగిశెట్టి ధనలక్ష్మి, ఆర్యవైశ్య మహిళా జిల్లా సె క్రటరి దేవతి లలితతో, గౌరవ సలహాదారులు దేవతి లక్ష్మిదేవి , వైస్ ప్రెసిడెంట్ పేర్ల కళ్యాణి , జాయింట్ సెక్రటరీలు వందవాసి ధనమ్మ, చిత్తగిరి వెంకటసుబ్బమ్మ, బచ్చు నాగలక్ష్మి, స్పీకర్ గొంట్ల కుమారితో పాటు పలువురు మహిళలు శాలువా, పూలమాలలతో సత్కరించి అబినందనలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవితోపాటు పలువురు మహిళలు మాట్లాడుతూ వల్లంకొండు వెంకటరమణ వార్త విలేకరిగా ఉంటూ కులమతాలకు అతీతంగా ఎవరికీ ఏ సమయంలో అవసరాలు వచ్చినా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఎంతోమంది ఆపదలో ఉన్నవారికి పలువురు దాతల సహాయంతో చేయూతనిచ్చే లక్ష్యంతో కృషిచేస్తూ అలాగే కరోనా సమయంలో కూడా అనేకమంది నిరుపేదలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ పలువురి ఆధరాభిమానాలు పొందిన వ్యక్తిగా నిలిచారన్నారు. బద్వేలు జర్నలిస్టు అసోసియేషన్ డైరెక్టర్‌గా నియమితులు కావడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పదవులు మరెన్నో అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చలపాటి క్రిష్ణకుమారి, బెస్తవేముల నాగశిరీష, సముద్రాల సత్యవతి, మెంటా నారాయణమ్మ, జూటూరు పద్మావతి, సముద్రాల పద్మావతి, తో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబు షూరిటి, భవిష్యత్తుపై గ్యారింటి

**బి.కొత్తకోట, నవంబర్ 6 ప్రభాతవార్త :**



తెలుగుదేవం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారింటీ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక పోకనాటివీధిలో టిడిపి కార్యకర్తలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ ఆద్వర్యంలో ప్రతి ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి వివరించారు. తెలుగుదేశం పార్టీతోనే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టనున్న ఆరు మహాశక్నిత పథకాలు ఖచ్చితంగా ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు అవుతాయని, ప్రజలందరనూ రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి మళ్ళీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమలో కనకంటి ప్రసాద్, చావిడి లోకేష్, మాజీ ఎంపిపి రాధాలక్ష్మి, కుదుం రంజితకుమార్, దేవుడు నాగరాజు, ఆలేటిపల్లె శ్రీనాద్, ఎం.గోవిందు, జి.ఉత్తన్న, సి.స్వాతి, కె.రఘు, కె.సోమశేఖర్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లెలో తల్లీబిడ్డ అదృశ్యం

**మదనపల్లెక్రైం, నవంబర్ 6 ప్రభాతవార్త :**



మదనపల్లెలో తల్లీబిడ్డ అదృశ్యమన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగుచూసింది. పట్టణంలోని కురవంకకు చెందిన శివశంకర్‌రెడ్డి బార్య లలితమ్మ(42), కుమార్తె పోక్షితారెడ్డి(05)లు వారం రోజులు క్రితం ఇంటివద్ద ఆదృశ్యమయ్యారు. ఈ క్రమంలో కుటుంబసభ్యులు పలుచోట్ల గాలించినా వారి జాడ తెలియలేదు. దీంతో శివశంకర్‌రెడ్డి సోమవారం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట దర్నా

## స్పందన రాకపోతే ఆమరణ నిరాహరదీక్షకు సిద్దం

## మైఫోర్స్ మహేష్ హెచ్చరిక

**మదనపల్లెక్రైం, నవంబర్ 6 ప్రభాతవార్త :**



మదనపల్లె మున్సిపాలిటి పరిధిలో 1, 2వ వార్డుల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ కార్యాలయం ముందు జనసేన పార్టీ రాష్ట్ర సమితి కార్యదర్శి మైఫోర్స్ మహేష్ ధర్నా నిర్వహంచారు. దీంతో ఒకటవ పట్టణ పోలీసులు మైఫోర్స్‌మహేసను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మున్సిపాలిటి పరిధిలోని బికెపల్లి, అనుపగట్టు, చంద్రాకాలనీ, మంజునాథకాలనీ, ఇందిరమ్మ కాలనీల్లో కనీస మౌళిక సదుపాయాలైనటువంటి తాగునీరు, మురుగునీటి కాలువ, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనం కోసం జనసేన పాదయాత్రలో సమస్యలు నా దృష్టికి రావడంతో సమస్యలపై స్పందించి ఐదు నెలలుగా ఉన్నతాధికారులకు తెలిపినా పట్టించుకోలేదన్నారు. రిలేనిరాహరదీక్షలు చేసినపుడు మున్సిపల్ అధికారులు స్పందించి రూ.2.85కోట్లు నిధులువిడుదల చేసి త్వరలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఐదునెలలు పూర్తియినా పనులు జరగకపోవడంతో ఆ వార్డుల్లోని ప్రజలతో కలసి ధర్నా నిర్వహించామన్నారు. ఒకటి, రెండవ వార్డుల్లో సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 20న ఆమరణ నిరాహారదీక్షకు మున్సిపల్ కార్యాలయం ముందు పూనుకొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రంలో జనసేన పార్టీ నాయకురాలు శోభ, సునీత, జనసేన పార్టీ నాయకులు ప్రవీణ్, రమణ లక్ష్మి దేవేంద్ర, దాము, తదితరులు పాల్గొన్నారు.

# రాష్టాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**పులివెందుల, నవంబర్ 6, ప్రభాతవార్త ః**



రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు చిన్నరంగాపురంలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సోమవారం సాయంత్రం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తే కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వైకాపా ప్రభుత్వం ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని ప్రజలను కోరి అధికారం చేపట్టి రాష్టాభివృద్ధి కుంటుపడేలా చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అంతకుముందు ఇక్కడికి వచ్చిన బీటెక్ రవికి బీసీ నాయకులు సంజీవ్ గజమాల వేసి మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దూరి వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, మైనార్టి కార్యదర్శి మహబూబ్‌బాషా, నల్లగారి భాస్కర్‌రెడ్డి, బలిజ సంఘం నాయకులు ఆకుల ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ముగ్గురు వ్యక్తులకు మూడు రోజులు జైలుశిక్ష

### 7 మందికి రూ.10వేలు జరిమానా

**బద్వేలు, నవంబర్6 ప్రభాతవార్త :**

మద్యం సేవించి పట్టణంలో అర్ధరాత్రి తిరుగతున్న యువకులపై కోర్టు జరిమానా విధించింది. వివరాలలోకెళితే పట్టణంలో 10 మంది వ్యక్తులు మద్యం సేవించి మోటారు సైకిల్ నడుపుతుండగా పట్టణ పోలీసులు, కాశినాయన మండలం, బ్రహ్మంగారిమఠం పోలీసులు జరిపిన తనిఖీలలో పట్టుబడ్డారు. వీరు రాత్రి సమయాలలో మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనాలు తిరుగుతుండగా పోలీసులు గుర్తించి పట్టుకోవడంతో వారిపై కేసు నమోదు చేసి బద్వేలు కోర్టులో హాజరుపరిచారు. వీరిలో ముగ్గురు వ్యక్తులకు మూడు రోజులు జైలుశిక్ష, 7 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధించినట్లు బద్వేలు సీఐ యుగంధర్ తెలిపారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ మద్యం సేవించి ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు, గురిచేసినా రాత్రి సమయాలలో వాహనాలు నడపుతూ కనపడినా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## సకాలంలో బస్సులు లేక ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు

**రామాపురం, నవంబరు 6, ప్రభాతవార్త:**




కడప-రాయచోటి ప్రధాన రహదారిలో సకాలంలో బస్సులు లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మండల కేంద్రమైన రామాపురం నుంచి రాయచోటి, కడప తదితర ప్రాంతాలకు ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. కడపకు పోవాలంటే రామాపురం, లక్కిరెడ్డిపల్లె, గాలివీడు, చక్రాయపేట, వీరబల్లి మండలాల నుంచి ప్రజలు రామాపురానికి చేరుకొని ఇక్కడి నుంచి ప్రయాణం సాగిస్తారు. అయితే ఉదయం వేళల్లో సకాలంలో ప్రయాణికుల రద్దీకి తగ్గట్లు బస్సులు లేకపోవడం వల్ల అధికారులు, పారిశ్రామికవేత్తలు, ఆసుపత్రికి వెళ్లాల్సిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సకాలంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్సులు నడపాలని పలువురు అధికారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు సోమవారం ప్రొద్దుటూరు టౌన్‌లోని బుడ్డాయపల్లిలో గల దీప్తి కాలేజీలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్, దిశా యాప్, ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 3వ పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోకుండా ర్యాగింగ్‌కు పాల్పడకుండా ఉండాలని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలే తప్ప పోలీసు కేసుల్లో ఇక్కుకొని ఇబ్బందులు పడొద్దని తెలిపారు. విద్యపై దృష్టికి కేంద్రీకరించాలని తెలిపారు. అలాగే ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ద్వారా దొంగతనాలకు చెక్ పెట్టవద్దని యాప్ గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్, లెక్చరర్లు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డా.వైఎస్ఆర్ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ

### – వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి

**జమ్మలమడుగు, నవంబరు 6, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండలంలోని 23 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 6216 మంది రైతులకు డా.వైఎస్ఆర్ రైతు భరోసా పథకం మరియు పీఎం కిసాన్ పథకం కింద వరుసగా 5వ ఏడాది 2వ విడత నిధులు రైతుల ఖాతాలో జమ అవుతాయని మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ సీఎం చేతుల మీదుగా మంగళవారం మండలంలో అర్హత కలిగిన రైతులకు రైతు భరోసా మరియు పీఎం కిసాన్‌కు సంబంధించి రూ.4వేలు చొప్పున జమ అవుతుందన్నారు. ఈ పథకం ద్వారా మండలంలోని 6216 మంది రైతులకు రూ.2.48కోట్లు లబ్ధి పొందుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని 10.30 గంటలకు ఉన్నతాధికారులు నిర్వహించడం జరుగుతుందని రైతు సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కంటి అద్దాల పంపిణీ

**సంబేపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:**



మండలంలోని దుద్యాల గ్రామం చిన్నకోడివాండ్లపల్లెలో సంబేపల్లె ప్రాథమిక వైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి సోమవారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. వృద్ధులకు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా దృష్టి లోపం ఉన్న వారిని గుర్తించి వారికి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మానవ శరీరంలో జ్ఞానేంద్రియాలు కంటికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. మనిషికి కంటి చూపు యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. కంటి సమస్యలు రాకుండా ఉండేందుకు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, రాజు, దుర్గ, నాగవేణి, జయమ్మ, వారధి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దస్తగిరి స్వామి ఉత్సవాలు

**దువ్వూరు, నవంబరు 6, ప్రభాతవార్త:**



మండ కేంద్రమైన దువ్వూరులో వెలసిన దస్తగిరి స్వామి ఉత్సవాలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి స్వామి దర్గాను విద్యుత్తు దీపాలు, పూలమాలలతో అలంకరించారు. అలాగే ఉర్దూ పాఠశాల నుంచి దస్తగిరి స్వామికి జెండా ఊరేగించారు. భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. వివిధ రకాల వాయిద్యాలతో బాణాసంచా పేలుస్తూ దస్తగిరి స్వామి నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

**పులివెందుల రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త ః**



వైకాపా హయాంలో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం లింగాల మండలంలోని బోనాలలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈయన వెంట పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికలకు బాల్య వివాహాలు చేస్తే చర్యలు

**లక్కిరెడ్డిపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:**

గ్రామాల్లో మైనర్ బాలిక లకు బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని లక్కి రెడ్డిపల్లె ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి పేర్కొన్నారు. సోమ వారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బాల్య వి వాహాలపై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను విపులంగా వివరించారు. తల్లిదండ్రులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని అలా కాకుండా బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆడ పిల్లలు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జగన్‌మోహినిదేవి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అరుణ, అరుణమ్మ, రాధా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య శిబిరం ఆదర్శప్రాయం

### – ఎంపీడీవో సురేంద్రనాథ్



**తంబళ్లపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయ ఆవరణ లో నిర్వహించిన ఎల్వీ ప్రసా ద్ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం హర్షనీయమని ఎంపీడీవో సురేంద్రనాత్ కొనియాడారు. సోమవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ కోటయ్య సారథ్యంలో టెక్నీషియన్లు మహేంద్ర, అనిల్‌లు సుమారు వంద మందికి ఉచి తంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి వైద్యంతో పాటు పలు సూచనలు, సలహాలు చేశారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు సైతం నిర్వహించడం జరుగుతఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏవో ఆనంద్‌కుమార్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నిర్వాహకుడు సాంబశివ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి,రామ్మూర్తి పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### – డీఈవో శ్రీరాం పురుషోత్తం



**రాయచోటి, నవంబరు 6, ప్రభాతవార్త:**

పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని డీఈవో శ్రీరామ్ పురుషోత్తం కోరారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక డైట్ విద్యా కేంద్రాన్ని తనిఖీ చేశారు. తరగతి గదులలో ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ బంగారు భవిష్యత్తుకు పదో తరగతి మొదటి మెట్టు అన్నారు. మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం డైట్ కేంద్రం నందు జరుగుతున్న లిప్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎస్సై ఉత్తమారెడ్డి ఉద్యోగం నుంచి తొలగింపు

### – ఉత్తర్వులు జారీ చేసిన కర్నూలు డీఐజీ సెంథిల్‌కుమార్

**కడప క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:**

అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో ఏఎస్సై డి.ఉత్తమారెడ్డిని విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్‌కుమార్ గత రెండు రోజుల క్రితం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎస్సై ఉత్తమారెడ్డి(1106) కడప జిల్లాలో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరిన నాటి నుంచి 2019 వరకు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు దాఖలైన దరఖాస్తును పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారులు ఉత్తమారెడ్డిపై అప్పటి దిశా డీఎస్పీ 2022 డిసెంబరు నెలలో విచారణ జరిపి పోలీసు ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. ఈ మేరకు అతనిపై వచ్చిన అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో డీఐజీ సెంథిల్‌కుమార్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎట్టకేలకు విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉత్తమారెడ్డి పలు రకాల అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కడప నగరంలోని కపిల్ చిట్‌ఫండ్స్‌లో రూ.5లక్షలు, రూ.15లక్షలు చిట్‌లను పాడి ఆ కంపెనీ నుంచి డబ్బు తీసుకొని వారికి తిరిగి డబ్బు చెల్లించకపోవడంతో పాటు మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి సంబంధించిన ఆర్‌కే ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్స్ మెటల్ అండ్ బీటీ రోడ్డుకు సంబంధించి మలకనూరు, జెంబుగుంపాల ప్రాంతాల్లో రూ.4.3కోట్లు విలువ చేసే రోడ్డు పనులు చేసి ఇతని స్నేహితుడైన రామాంజనేయరెడ్డి, చంద్రయ్యలు విజయ బ్యాంకు (కడప) అకౌంట్‌కు దాదాపు రూ.12లక్షలుతో పాటు 2019లో మరో రూ.75వేలు ఉత్తమారెడ్డి అకౌంట్‌కు పంపించడం జరిగినట్లు విచారణలో వెల్లడైంది. అలాగే దాదాపు రూ.70లక్షలు మేరా మరో విడతగా ఇతని అకౌంట్‌కు సంబంధిత కన్‌స్ట్రక్షన్స్ నుంచి వచ్చినట్లు విచారణలో వెల్లడి కావడంతో పోలీసు ఉన్నతాధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకొని ఉత్తమారెడ్డిని విధుల నుంచి తొలగించినట్లు ఆదేశాలు జారీ చేశారు.

## శరవేగంగా శిల్పారామంలో అభివృద్ధి పనులు

### – శిల్పారామం చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ శ్యాంసుందర్‌రెడ్డి

**కడప కార్పొరేషన్, నవంబరు 6, ప్రభాతవార్త:**



శిల్పారామంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని శిల్పారామం రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 9న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారని పులివెందులలోని శిల్పారామంలో సుందరీకరణ పనులు సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో శిల్పారామం ఏర్పాటుకు సంబంధించిన పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. సోమవారం కడప శిల్పారామం పర్యటనకు విచ్చేసి నూతన బోరును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిల్పారామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని త్వరగా పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం రాష్ట్ర పరిశీలన అధికారి ఎం.మునిరాజు, విజయవాడ పరిపాలనాధికారి ఎ.శ్రీరాములు, అనంతపురం పరిపాలనాధికాంరి కృష్ణ ప్రసాద్, సూపర్‌వైజర్లు, సీనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

**కడప క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:**

కడప నగరంలోని రిమ్స్ పీఎస్ పరిధిలో జడ్జీ బంగ్లా సమీపంలో ఉన్న కూడలి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కడప నగరానికి చెందిన విష్ణు(25), పవన్(24) అనే ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రిమ్స్ రోడ్డు మార్గంలో ఇటువైపు నుంచి వస్తున్న కారును కూడలి వద్ద మోటారు సైకిల్‌లో వేగంగా వచ్చిన ఇద్దరు యువకులు కుడివైపున ఢీకొన్నారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో 108లో రిమ్స్‌కు తరలించారు. ఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

## కడప జిల్లాపై కక్ష ఎందుకు?

**వేంపల్లె, నవంబర్ 6, ప్రభాతవార్త ః**



పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలో కరువు పరిస్థితిని కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డి, ధ్రువకుమార్‌రెడ్డి, బాలంసుబ్బరాయుడు, ఉత్తన్న, వినయ్, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రం మీద కసి, కడప జిల్లా మీద కక్ష, పులివెందుల నియోజకవర్గం మీద పగ పెంచుకున్నట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓటరు నమోదును సక్రమంగా నిర్వహించాలి

### – తహసీల్దార్ అరవింద్ కిశోర్



**రామాపురం, నవంబరు 6, ప్రభాతవార్త:**

ఓటరు జాబితాను సక్ర మంగా నమోదు చేయాలని బీఎల్‌ఓలు వీఆర్వోలకు తహ సీల్దారు అరవింద్ కిశోర్ సూ చించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరిని నమోదు చేసి అనర్హులను తొలగించాలని బీఎల్‌ఓలకు తెలిపారు. బూతు లెవెల్‌లో ఆఫీసర్లు ఎలాంటి అక్రమాలకు తావు ఇవ్వకుండా సక్రమంగా ఓటు నమోదు ప్రక్రియ నిర్వహించాలన్నారు. వీఆర్వోలు పర్యవేక్షణలో బీఎల్‌ఓలు ఓటరు జాబితాను పరిశీలించి సక్రమంగా ఓటరు నమోదును చేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల సస్యశ్యామలానికే ప్రాధాన్యత

### సర్పంచ్‌ను అభినందించిన ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 6 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలోని వెంకటరెడ్డిపల్లె, చియ్యవరం గ్రామీణ ప్రాంతాలకు చెందిన అప్రోచ్‌రోడ్‌ను 20 లక్షలతో భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా చియ్యవరం, వెంకటరెడ్డిపల్లె గ్రామానికి చెందిన అప్రోచ్‌రోడ్‌ను సోమవారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం వెంకటరెడ్డిపల్లె సర్పంచ్ నాయిని హరిక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశ్యంతో అప్రోచ్‌రోడ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామ సర్పంచ్ ఎంతో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విజయవంతంగా చియ్యవరం, వెంకటరెడ్డిపల్లె గ్రామాలు అనుసందానంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నాయిని హరిక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో చియ్యవరం సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, చియ్యవరం సుధాకర్ రెడ్డి, ఒజి శ్రీనివాసులరెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, ఎపిఎస్‌ఆర్‌టి అధికారి నారాయణ రెడ్డి, యేమేశ్వర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, సుబ్బరామిరెడ్డితో పాటు మాజీ జడ్‌పిటిసి శ్రీనివాసులు, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ నాయిని హరిక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 20 లక్షలతో ఈ రోడ్డును సుందరంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### – జేసీ ఫర్హాన్ అహ్మద్ ఖాన్

**రాయచోటి, నవంబరు 6, ప్రభాతవార్త:**



జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలపై సానుకూలంగా స్పందిస్తూ నిర్దేశిత గడువులోగా సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు స్పందన కార్యాలయంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా జేసీతో పాటు కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డీఆర్‌ఓ సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ జయరాజ్, డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉనికిని కాపాడుకునేందుకే బీజేపీ నేత పురంధేశ్వరి విమర్శలు

### – వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్

**కడప కార్పొరేషన్, నవంబరు 6, ప్రభాతవార్త:**

తన ఉనికిని కాపాడుకునేందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురంధేశ్వరి తాను బీజేపీ అధ్యక్షురాలినని మరిచిపోయి టీడీపీ అధ్యక్షురాలిగా భావించి విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మద్యం డిస్టలరీలకు చంద్రబాబు హయాంలోనే అనుమతులు ఇచ్చారని వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏ ఒక్క డిస్టిలరీకి అనుమతి ఇవ్వలేదని తెలిపారు. మద్యం గురించి చంద్రబాబుతో మాట్లాడితే పురంధేశ్వరికి ఒక క్లారిటీ వస్తుందని తెలిపారు. ఎంపీ విజయసాయిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని ఆమె సుప్రీంకోర్టుకు లేఖ రాయడం దారుణమన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడవడంలో బాబుకు పురంధేశ్వరి కూడా సహకరించారని ఆరోపించారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉంటే పురంధేశ్వరి పదే పదే ప్రభుత్వంపై బురదజల్లడం సరి కాదన్నారు.

## ఎబివిపి రాజంపేట పట్టణ కమిటి ఎన్నిక

**రాజంపేట అర్బన్, నవంబరు 6 ప్రభాతవార్త**




ఎబివిపి రాజంపేట పట్టణ నూతన కమిటి ఎన్నికను కడప విభాగ్ కన్వీనర్ మల్లికార్జున అధ్యతన నిర్వహించారు. కార్యదర్శిగా హర్షవర్ధన్, సహాయ కార్యదర్శులుగా వివేకానంద, హరీష్, గణేష్, ఎస్‌ఎఫ్‌డి కన్వీనర్‌గా వంశీలు ఎన్నికయ్యారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యవహగా సుబ్రమణ్యం, అన్నమయ్యజిల్లా కన్వీనర్ నాగిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజాద్‌లు నూతన నగర కమిటిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద, వెంకటరమణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చరిత్రలోనే జగన్ పథకాలతో ప్రజలకు అధిక లబ్ధి

### రాజంపేట నియోజకవర్గంలోనే ప్రజలకు 1215 కోట్లు లబ్ధి

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

**రాజంపేట అర్బన్, నవంబరు 6 ప్రభాతవార్త**



రాష్ట్ర చరిత్రలోనే జగన్ మోహన్‌రెడ్డి హయాంలో అమలు చేసినన్ని పథకాలు లబ్ధి పొందిన ప్రజలు గతంలో ఏ ప్రభుత్వ హయాంలోను జరగలేదని ఇది చరిత్ర చెబుతున్న నిజమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తోట కళ్యాణమండపంలో 'జగనన్నే ఎందుకు' కార్యక్రమం నిర్వహించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్ చిత్రపటానికి జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, పార్టీ పరిశీలకులు కృష్ణమూర్తిలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలు పథకాలతో పాటు అన్నివర్గాల ప్రజలకు వివిధ పథకాలను మంజూరు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ పింఛను, జగనన్న ఆసరా, రైతుభరోసా పథకాల కింద 1215 కోట్ల రూపాయల నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సంక్షేమ ఫలాలు ఇంత పెద్దఎత్తున అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అందుకే ప్రజల్లోకి వచ్చే ఎన్నికల్లో సిఎంగా జగనన్నే ఎందుకు కావాలంటే పైన పేర్కొన్న పథకాల అమలు గురించి ప్రజల్లో విఫరీతంగా ప్రచారం చేయాలన్నారు. జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే వైకాపా ప్రభుత్వ పథకాలను చూసి ఇతర రాష్ట్రాలు కూడా మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జగన్‌కు తిరుగులేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, వైస్ ఛైర్మన్ మర్రి రవి, జెసిఎస్ కన్వీనర్‌లు వద్దే రమణ, మందరం గంగిరెడ్డి, మండల కన్వీనర్ బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రసంయుక్త కార్యదర్శి చొప్పా యల్లారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వేదికగా చిట్వేలి



**చిట్వేలి, నవంబరు 6 ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి అండర్-14 బాల బాలికలకు కబడ్డీ పోటీలకు చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా నిలుస్తున్నట్లు రాష్ట్ర వ్యాయామ తనిఖీ అధికారి భానుమూర్తిరాజు పేర్కొన్నారు. సోమవారం మండల విద్యాధికారి కోదండనాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డితో కలిసి ఉన్నత పాఠశాలలో అన్నమయ్య జిల్లా పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులతో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈనెల 18, 19, 20 తేదీల్లో 3 రోజులపాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కబడ్డీ పోటీలకు మండల పరిధిలోని నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా మిత్రులు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్‌ఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి వసంత, వీరాంజన సిహెచ్‌ఎస్ ప్రతినిధి గాడి ఇంతియాజ్ పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### సిఐ మధుసూదన్‌రెడ్డి

**చిట్వేలి, నవంబరు 6 ప్రభాతవార్త**



దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణాలు నిర్వహించే యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని రైల్వేకోడూరు సిఐ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిట్వేలి పోలీసుస్టేషన్‌ను సందర్శించిన తాను పూర్తిస్థాయి పరిమితి ఉన్న టపాసుల దుకాణాన్ని పరిశీలించారు. తాత్కాలిక దుకాణాల ఏర్పాటు స్థలాన్ని పరిశీలించి, దుకాణాల ఏర్పాటు మధ్య దూరం, మంటలు ఆర్పేందుకు ఉపయోగించే పరికరాలు, సమీపంలో నీరు తదితర సూచనలు యజమానులు తప్పనిసరిగా పాటించాలన్నారు. అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో చట్టభద్రతపై సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించి సూచనలు ఇచ్చారు. కె.కందులవారిపల్లె గ్రామాన్ని సందర్శించి ప్రజలతో కొత్త వ్యక్తుల సంచారం, దొంగతనాలు తదితర విషయాలపై చర్చించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన స్వామి వివేకానంద విద్యార్థులు

**వేంపల్లె, నవంబర్ 6, ప్రభాతవార్త ః**



వేంపల్లెలోని శ్రీస్వామి వివేకానంద ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగిన ఎస్జీఎఫ్ఐ ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి ఖోఖో, బాస్కెట్‌బాల్ ఆటల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఖోఖో ఆటలో అండర్17 విభాగంలో వై.మహేశ్వర్, అండర్14 విభాగంలో ఎం.అంన్‌కుమార్‌రెడ్డి, కె.సాహిత్యలు ఎంపికయ్యారు. బాస్కెట్‌బాల్ అండర్17 విభాగంలో ఎ.విష్ణువర్ధన్‌ఎడ్డి, ఎన్.నరసింహారెడ్డి, కె.ఓంకార్‌లు ఎంపికయ్యారు. అండర్14 విభాగంలో ఎం.ప్రవీణ్‌కుమార్, సి.హాసినిలు ఎంపికయ్యారు. ప్రతి ఆటలోనూ ఏదో ఒక విభాగంలో ఒకరిద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక య్యేందుకు కృషిచేసిన పీఈటీ పద్మజను కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వరుస విజయాల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### – మండల వైకాపా కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి



**గాలివీడు, నవంబర్ 6(ప్రభాతవార్త):**

గాలివీడు-గుర్రంకొండ ప్రధాన రోడ్డు నుండి బుట్టిగారిపల్లె వరకు సీసీ రోడ్డు పనులను మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి స్థానిక వైకాపా నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని చెప్పారు.ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్డు నిర్మాణం చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బ్రహ్మానందరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నాగభూషణ్‌నాయుడు, సిద్ధారెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణ, ఆదిరెడ్డి, చంద్ర, శ్రీరాములు, రామిశెట్టికృష్ణా, నాగేశ్వరరావు, వీరారరెడ్డి, సూరి, వెంకటాద్రి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, వెంకటరమణ, ఏఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.